

వేసవి కాలం.

బయట ఎండ చితగ్గొట్టిన గాజుపొడి రాల్తున్నట్టు తీక్షణంగా వుంది. పిట్ట మనిషి అలికిడి లేదు జనం అంతా మిద్దెల్లోను, మేడల్లోనూ మగ్గిపోతున్నారు. అయితే —

ఆ ఊరికి ఉత్తరానున్న ఆ ఎత్తు అరుగుల మేడ ఇంట్లోని కుటుంబాలు మాత్రం అంత వుక్కలోను, ఆ మధ్యాహ్నం పూట నిక్షేపంగా కాలక్షేపం చేస్తున్నాయి. వాళ్లల్లో వాళ్ళు – కథలు, కబుర్లూ చెప్పుకుంటున్నారు. ఒకొర్నొకరు పరామర్శించుకుంటున్నారు. వేధించుకుంటున్నారు.

"ఏమండీ మూర్తిగారూ! ఎప్పుడొచ్చారు? మీ పెద్దబ్బాయి, పిల్లలూ కులాసాయేనా! కారంపూడి విశేషాలు మరి చెప్పారుకాదు" అంటూ బర్క్లీ సిగరెట్టును చాలా ధీమాగా కాలుస్తూ అడిగాడు ఇంటి ఓనరు – ఇల్లరికపు అల్లుడు.

సమాధానంగా నవ్వేస్తూ చిడీమీద మడత కుర్చీని వాల్చుక్కూర్చున్నాడు మూర్తి.

"అటుసైడు వాళ్లేనట మన సినీస్టార్స్ అందరూను. ఎంతవరకూ నిజం" ఉత్సాహంగాను, కుతూహలంగానూ మాట్లాడుతున్నాడు ఉబ్బరసొమ్మును భోంచేస్తూన్న పెద్ద మనిషి.

"ఆఁ! ఆఁ" అనగలిగాడు మూర్తి.

"అక్కడ కోతులెక్కువట."

"అవును" అంటూ దగ్గాడు

"ఇంతకీ మీరెళ్లిన పని పండా, కాయా?!" సంశయాన్ని ప్రకటించాడు వోనరు బాబు.

జవాబు ఇయ్యడానికి నచ్చలేదు మూర్తి. "అవునే" అంటూ ఇంట్లోని భార్యని కేకేశాడు.

ఆవిడ రాత్రి ఫలహారానికి బియ్యపు మొరుం విసురుకుంటోంది. జ్ఞాపకానికి వున్నంతమట్టుకు 'దక్షయజ్ఞం' పాటగా వల్లె వేసుకుంటోంది, తిరగలి శబ్దం గొంతుకి లయకడుతోంటే తన్మయత్వం చెందుతోంది.

ఇంతలో ఇతగాడి కేక విన్పించి –

"వచ్చే–వచ్చే' అని పలికింది. వచ్చి గుమ్మందగ్గర నిలబడింది.

"అమ్మాయి వేగంగా ఆఫీసునుంచొచ్చి ఏదో ఇంగ్లీషు సినిమాకి వెళ్తానంది! ఇంకా రాలేదే!" అడిగాడు మూర్తి వస్తూన్న దగ్గు పొరను అణుచుకుంటూ.

"రాలేదండి. అదే ఆలోచిస్తున్నాను. టిఫిన్ బాక్సుకూడ పట్టుకు వెళ్లలేదు."

"ఏ ఫిల్మ్‌కి" టక్కున అందుకున్నాడు అల్లుడు దిగ్రేట్...

వినుక్కుంటున్నాడు మూర్తి అతని చేష్టలకి – మాటలకీ. ఆ విషయాన్ని ముఖంలో ప్రస్ఫుటమయ్యేలా కనబర్చాడు. దాన్ని షంటింగ్ మాష్టర్ గ్రహించి గది లోనికి చక్కాబోయి ఫేన్ స్విచ్ ఆన్చేసి కరెంటు లేదని తెలుసుకుని బాధపడుతూ క్రిందనే సిమెంటు గచ్చుమీద వెల్లకిలా పడుకున్నాడు.

మూర్తి ఇబ్బందిగా మడత కుర్చీలో కదిలాడు.

"విషయాలేమిటో చెప్పనే లేదసలు, రాత్రనగా వచ్చి బొమ్మలా పులకరూ పలకరు!" ఆసక్తిగా, లటన్ని గిన్పిటట్టుగా అడిగిందావిడ.

"ఏముంటాయి! అబ్బాయీ కోడలు పిల్ల, పిల్లలూ కులాసాగా వున్నారు. పూర్వంలా కాకుండా ఇప్పుడు పెద్ద ఇల్లు అద్దెకు తీసుకున్నాడు. కరెంటు – బాత్‌రూం – కుళాయీ ఇల్లు ఇంద్రభవనంలా వుంది. మునుపటికన్నా ఎక్కువ

గానే రెండు చేతులా ఆర్జించుకుంటున్నాడు. తింటున్నాడు పడుకుంటున్నాడు. ఇంకేం వుంటాయి.'' భార్య ముఖంలోనికి చూశాడతను.

''అది కాదండి! మనబ్బాయి గురించి కాదు పెళ్లికొడుకు గురించి. ఎలా వుంటాడు ఏమిటసలు ''

'చెప్పానుగా రాత్రే! అందంగా వుంటాడు. మంచి కులం-ఆస్తి-ఉద్యోగం వున్నవాడు. పోతే చెడు సావాసాలు, చెడు అలవాట్లూ మితిమీరి కలవాడు. అమ్మాయిని కట్టబెడితే ఏ కోశాన్నా సుఖపడలేదు. అందుకనే ఆ సంబంధాన్ని కాదనీ వొచ్చేశాను ''

'వ్వ్' విచారాన్ని వ్యక్తపరిచిందావిడ.

''అదీ సంగతి! వెళ్లి నీ పన్చూసుకో'' అని శూన్యంలోనికి చూస్తూ పడుకున్నాడు మూర్తి.

మూర్తి ఒకప్పుడు బలంగా - బొంగరంలా తిరిగిన మనిషే డబ్బారేకులా తెగ వాగేవాడు అప్పట్లో -

అప్పట్లో అతనికి పద్దెనిమిదేళ్లు. ఆ వయసుకి తగ్గట్టు నిండుగా, బలిష్ఠంగా వుండేవాడు. తల్లీ తండ్రీ లేక మేనమామ పంచన చేరి - కొన్నాళ్ళు అక్కడ - మరి కొన్నాళ్ళు వారాలు చెప్పుకుని తిని చదువుకునేవాడు. తెలివైనవాడని అతన్నందరూ అభినందించేవారు. తగిన సహాయం కూడ చేసేవారు. ఆ సహాయం కోరి,వాళ్లముందు లౌక్యంగా ఇందాకటి ఇల్లరికపు అల్లుడికి మల్లే తెగ మాట్లాడేవాడు. తెలిసిన వార్తల్నీ, తెలుసుకుంటోన్న వూహల్నీ గమ్మత్తుగా జోడించి మాట్లాడి అవతల వారిని శ్రోతల్ని చేసుకునేవాడు. ఇంకా వాళ్ళు అవకాశమిస్తే బాధల్నీ, గాథల్నీ వెళ్లబోసుకునేవాడు.

— అది ఆనాడు అతనికి పనికివచ్చింది. ప్రవర్తనగా అలవర్చుకున్నాడు. అలా ఏకధాటీగా ఆతగాడు మాట్లాడివందుగ్గాను అందరూ అతన్ని 'మంచి ఉపన్యాసకుడు' అని మెచ్చుకున్నారు. సన్మానించారు.

మెప్పులూ, సన్మానాలూ అతనొక్కడూ పొందడం వాళ్ల మామయ్య చూసి ఓర్వలేక కూతుర్ని అంటగట్టాడు. జతగా వేరుండి సుఖపడమన్నాడు. ఆ విధంగా చేతులు దులుపుకుని మూర్తిని అతను తరిమి కొట్టాడు.

'సరే'నని జీవితం పరుగుపందెంలో తన కంటూ ఓ పరిధిని గీసుకుని— దాన్ని వ్యక్తిత్వంగా మలుచుకుని ఇద్దరు పిల్లలకుతండ్రి అయ్యాడు మూర్తి. రెక్కలు ముక్కలు చేసుకుని ఇద్దర్నీ పెంచుకొచ్చాడు. పెద్దవాడు రామానికి పెళ్లి చేశాడు. వాడిప్పుడు కారంపూడిలో విజిలెన్సు ఇనస్పెక్టరుగా వుంటున్నాడు. వాడికిప్పుడు నలుగురు పిల్లలు,

రెండవది తులసి. ఎస్. ఎస్. ఎల్. సి. పాసై టైపు, షార్ట్‌హేండూ నేర్చుకుని వూర్లోనే వున్న ఒక ప్రైవేటు కంపెనీలో స్టెనోగా వర్కు చేస్తోంది. దానికే ఇప్పుడు వాళ్ళూర్లో పెళ్లి సంబంధం వుందని రామం ఉత్తరం రాస్తే రెక్కలు గట్టుకుని వెళ్లి వాలాడు మూర్తి.

అట్నుంచి తిరిగొచ్చాడు.

''మూర్తి గారూ! వల్నాటియుద్ధం కారంపూడి పరిసర ప్రాంతాల్లోనే జరిగింది కాబోలు!'' చేతి ట్రాన్సిస్టరులో సిలోన్ పెట్టుకుని పాటలు వింటూ అడుగుతున్నాడు షంటింగ్ మాస్టర్.

''ఉఁ'' అన్నాడు మూర్తి అన్యమనస్కంగా.

అతనికి మొన్నట్నుంచీ జరిగిన సంఘటనలు ఒక్కొక్కటే జ్ఞాపకానికి వస్తున్నాయి. జ్ఞాపకాలు సినిమారీళ్ళలా కదులుతున్నాయి.

గతంలోనికి జారిపోయాడు మూర్తి.

* * *

గడపలో నవారు మంచం వేసి, తలగడా పడేసి పడుకోమంది కోడలుపిల్ల మూర్తిని.

ప్రయాణాలవల్ల అలసటగా వుండీ, శరీరం నిద్రను కోరుతున్నా— అబ్బాయి రామంతో అన్ని విషయాలూ మాట్లాడాలని మెలుకువగానే వున్నాడు మూర్తి. పిల్లలందరూ అతని చుట్టూ చేరి 'తాతయ్యా —

పెరుగు అట్లు

డి. గీతాకుమారి

కావలసిన వస్తువులు : బియ్యం 4 పావుశేర్లు, పెరుగు 1 పావుశేరు, నీళ్లు 4 పావుశేర్లు, అల్లం చిన్నముక్క, పచ్చిమిర్చి 100 గ్రా. ఉల్లిపాయలు పెద్దసైజువి 4, జీలకర్ర టీ స్పూన్, ఉప్పు తగినంత.

ఇవి రేపు తయారు చేస్తామనగా ఈ రోజున బియ్యం నానబెట్టకోవలెను. నానిన బియ్యాన్ని బాగా నీళ్లు వంచేసి, రోట్లోవేసి మెత్తగా పిండి దంచుకోవలెను. అంతే పిండి దంచెయ్యకూడదు. బియ్యం మొదటిసారి దంచేక ఒక పావుశేరు మొరియములు (నూక) వేరే తీసివేసి తరువాత అంతా దంచెయ్యవలెను. దంచిన పిండిని వేరే అట్టే పెట్టుకోవలెను యిప్పుడు (బియ్యం దేనితో కొలతకు తీసుకున్నారో దానితో) 4 పావుశేర్లు నీళ్ళు పొయ్యిమీద పెట్టవలెను. నీళ్లు బాగా మరిగేక మొతకరవ్వ వేసి ఉండ కట్టకుండా కలయబెట్టి బాగా ఉడకబెట్టవలెను. గట్టిపడకుండా పలచగా వచ్చినా భయపడనక్కర్లేదు. యిప్పుడు ఈ ఉడకబెట్టిన దానిని క్రిందకు దించేసి, ముందుగా సిద్ధం చేసుకున్న పిండినీ, పావుశేరు పెరుగునూ, ఉడకబెట్టిన దానిలో తగినంత ఉప్పు వేసి ఈ మూడూ బాగా ఉండలు లేకుండా కలిపి మూత పెట్టుకోవలెను. ముందురోజు ఈ ముద్ద గట్టిగా ఉంటుంది. ఒక్క చుక్క కూడా నీళ్లు పొయ్యరాదు ఇది మర్నాటికి బాగుగా నాని, అట్లపిండి మాదిరిగా వస్తుంది. ఉడికినది, వాసన వేస్తుంది అని భయపడక్కర్లేదు.

మర్నాడు ఈ ముద్దలో ఉల్లిపాయలూ, పచ్చిమిరపకాయలు, అల్లంముక్కా,జీలకర్ర, సన్నగా తరుక్కొని పిండిలో కలపవలెను. తరువాత పొయ్యిమీద అట్లపెనం పెట్టి ఒక్కొక్క గరిటెడు చొప్పున ముద్ద వేసి (పెద్దవి వస్తుంది కదా అని నెరిపెయ్యకూడదు) చుట్టూ నూనె వేసి, బేసిని గానీ, కంచంగానీ, మూతపెట్టవలెను. 5 నిముషాల అనంతరం మూత తీసి చూస్తే, రొట్టెలా పొంగిఉంటుంది. దీనినితిరగపెట్టి మళ్లీమూతపెట్టి రెండునిముషాల తరువాత చూస్తే ఎర్రగా కాలి ఉంటుంది. దీనిని తీసి కంచంలో పెట్టుకొని యిలాగే అన్నీ చేసుకుని తింటే ఎంతో రుచిగా ఉంటాయి. వేడి మీద తింటే ఎంతో రుచిగా ఉంటాయి.



తాతయ్య' అంటూ అల్లరి చేస్తున్నారు. వాళ్ళని ఆడిస్తూ, సముదాయిస్తూ బుజ్జగిస్తూ నవ్వుతున్నాడు మూర్తి.

నవ్వి నవ్వి దగ్గాడు. ఎడతెరపి లేకుండా దగ్గుతూనే వున్నాడు. దగ్గుతో చుట్టుకు పోతున్నాడు.

కోడలు పిల్ల ఆత్రంగా వచ్చి దగ్గరున్న పిల్లల్ని దూరంగా తరిమేసింది. ఏడుస్తుంటే వాళ్ళని నాలుగు చరిచింది కూడ.

కొంతసేపటికి దానంతటదే నిమ్మళించుకున్నాక కొద్దిగా నీళ్ళు తాగి అన్నాడు మూర్తి కోడలు పిల్లతో.

"ఒకప్పుడు కబుర్లు చెప్పుకు బతికాను. ఆ కబుర్లే ఇంకా గట్టిగా చెప్తే ప్రైజులు పొందాను. తర్వాత అటువంటి కబుర్లే బడి పిల్లలకు చెప్పుకుని వృత్తి చేసుకున్నాను. అదలా అలవాటయ్యింది. పిల్లల్ని చూస్తే ధాటీగా మాట్లాడాలని వుంటుంది. బుద్దెక్కడికి పోతోంది. చెప్పేనోరు—తిరిగే కాలూ వుండబట్టవు మరి. ఇంకా ఈ వయసులో ఇప్పుడు కూడ బలవంతుణ్నని అనుకునే తెగ మాట్లాడుతూ నవ్వుతూం టాను. వెధవ దగ్గు ముంచుకొస్తుంది తప్ప 'నేనున్నానోచ్' అంటూ — లేకపోతేనా ..."

వూళ్ళో కలరా వుందని అక్కడెక్కడో ఇల్లులకి మందు 'స్ప్రే' చేయించి వచ్చాడు రామం. వస్తూనే అడిగాడు, చెల్లెలి పెళ్ళి సంబంధం గూర్చి.

"సంబంధం బాగానే వుంది. అయిదు వేలరూపాయలు కట్నంగా తెమ్మంటోంది." అన్నాను మూర్తి.

ప క్షు లు

"దాన్కేం వుంది. అది మామూలే! కాని, ఒకటి–ఇంతకన్నా మరి మీకు మంచి సంబంధం దొరకదు."

"నిజమే అనుకో. కాని..."

"కానీ ఏమిటన్నా! ఎక్కడో అయిదు వేలు అప్పు పుట్టించి ఆ పెళ్ళి కాస్తా చేసేలేవు" తేలిగ్గా మాట్లాడాడు రామం.

ఆ రకం మాటలికి మూర్తి కొద్దిగా చలించాడు. కాస్సేపటికి నవ్వి-

"అప్పుకేం! ఇంతకు ముందిచ్చిన వాళ్ళు ఇప్పుడు మనకివ్వరు. పోనీ ఇప్పుడియ్యబోయే వాళ్ళు ఇంతకు ముందు మన సంగతి తెలుసుకుని అసలివ్వరు"

"అంటె" అదోలా మొగం పెట్టి అడిగాడు రామం.

"అప్పుడు తాతయ్య చావు— అమ్మ జబ్బు — తులసి చదువూ అన్నీ ఒక్కసారే ముంచుకొచ్చాయి కదా! అప్పట్లో వాటి కోసం చేసిన అప్పులన్నీ మొన్న నేను రిటయిరయ్యిన తరువాతకదా తీర్చింది. ఇంతకాలం అప్పుల్ని ఎగమెడ్డుతే మళ్ళీ ఎవడ్రా అప్పులిచ్చేది."

"మరి పెళ్ళెలా జరుగుతుంది"

"దానికే నీ సహాయం కావాలి. సంబంధాన్ని చూసిపెట్టావ్. పెళ్ళికూడ చేసి పెట్టు."

"దాన్కేంవుంది లెండి. పెళ్ళిళ్ళూ — శోభనాలూ మేం చేసుక్కూర్చుంటే మా పని ధ్వంసధూళి. పిల్లల పెంపకాలకి — చదువులకీ ఎంతవుతుందో మీరాలోచించనే లేదు" కల్పించుకు వచ్చింది కోడలుపిల్ల.

ఆమె చేసిన సంభాషణకి పౌరుషం ముంచుకురాలేదు మూర్తికి. కోపంకూడ కలగలేదు. కొందరి లక్షణాలు అంతేనని సర్దిబుచ్చుకున్నాడు. సమాధానం కోసం కొడుకువైపు చూశాడు. రామం భార్య మాటలకు తలొగ్గినట్టుగా బుర్ర దించు కూర్చున్నాడు.

"మాట్లాడవేరా" ప్రశ్నించాడు మూర్తి.

పిల్లలు అల్లరి చేస్తుంటే పట్టుకొని వచ్చి, కూర్చోబెట్టి పుస్తకాల్ని చదువుకోమంది కోడలు. తల్లిదగ్గర భయంకొద్దీ వాళ్ళు చదువుకుంటున్నారు.

"అతనేం మాట్లాడుతారు. మాకూ పిల్లాజెల్లా వున్నారు వాళ్ళకీ పెళ్ళిళ్ళూ — చదువులూ చెప్పించాలా! అప్పుల్చేసుకుని బతికితే రాబోయే కాలంలో పిల్లల గతేం గాను. ఒకప్పట్లా మీ అబ్బాయికి ఇప్పుడేమీ పైన దొరకటంలేదు. నెలకి ఆ నాలు గొందల కరకులే! మాట్లాడరేంవండీ!" రామాన్ని కుదిపిందామె.

"అవునవును."

"పోనీ, మెళ్ళో గొలుసు — నెక్లసూ అమ్మి ఆడపడుచు పెళ్ళి చేద్దామంటే ఆ అదృష్టం నాకు దక్కలేదు. అవన్నీ మీ జబ్బులికి, తద్దినాలకీ అమ్ముడుపోయాయి కదా!"

"ఏంవుందని మా దగ్గర అతన్నలా అడుగుతున్నారు. అసలు మీరేం చేశారని మాకు మేం డబ్బు ఇవ్వడానికి. ఏదో వేరుంటానని అల్లరి చేసినందుకు కట్టుబట్టలతో మమ్మల్ని నూటపాతిక రూపాయలు వుద్యోగం చేస్తున్న ఈతని దగ్గరికి తోలేశారు. అప్పట్లో ఏం తిన్నామో! ఎలా బతికామో మాకే తెలీదు. అదృష్టం కలిసొచ్చింది. 'పరీక్షలకు పరీక్షలు కట్టుకుని ఇన్నాళ్ళకీ స్థితికివచ్చాం. నా నగలన్నీ వొలిచేసి, నన్ను బాదపెడ్తే — నేనేదు స్తే మీ అయన దగ్గరయినాయు వేరుండ మన్న వాళ్ళేకదా మీరు! ఇప్పుడె సుఖంతో అడుగుతున్నారు డబ్బు. మనిషికి ఆలోచనా జ్ఞానం కొంత వుండాలి. ఓడలు బళ్ళూ, బళ్ళు ఓడలూ అవుతాయన్నది గుర్తుంచుకుంటే సరి" ఎప్పుడెప్పుడో అక్కసు అంతా మామ గారిమీద ఒక్కసారిగా తీర్చుకుంది కోడలు. మూర్తి అంతా వింటున్నాడు. రామం కద

40 సం॥ అనుభవం
వరిబీజము బుడ్డలు బీజకుట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటిగా బాగుచేయబడును
వివరములకు
అండ్
రిజిస్టర్డు ఆసుపత్రి
గౌలిగూడ నయ బస్ డిపో ఎదుట,
బాలాజీలాడ్జింగ్ ప్రక్కన, హైద్రాబాద్-12.
ఆఫీస్‌ఫోన్: 42870, ఇంటిఫోన్: 38544

REGD.
వాడండి ముఖ్యంగా అలస్యమైన.
శ్రమముగాకాక పోయిన, బాధతోకూడిన.
లేక ఆగిపోయినబహిష్టకు
SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
Mfrs. SEENU & Co., MADRAS-21



లిచెన్సా
వాడండి

లికలను పరిశీలిస్తున్నాడు. వాడేమంటాడోఅని చూస్తున్నాడు.

'అవున్నాన్నా! నిజమే' అన్నట్టున్నాయి వాడి కళ్ళు. రామం లేచి లోనికి వెళ్ళి పోయాడు.

"...స్థానబలిమికాని తనబలిమికాదయా!
విశ్వాభిరామ వినురవేమ!" మను

మరాలు పద్యం చదువుతోంది. మూకుమ్మడిగా మూర్తి కొడుకు ప్రవర్తన తలచుకుని పద్యానికి వాటిని అన్వయించుకుని కసితీరా నవ్వుకున్నాడు. నిండుగా నవ్వుకున్నాడు. తర్వాత అంతకన్నా నిండుగా దగ్గుకున్నాడు.

'మరెందుకయితే ఈ ముచ్చటకేనా నన్ను పిల్చింది' అని కొడుకుని దులిపేద్దాం అనుకుని— కాస్సేపటికి ఆలోచించి మానుకుని, ఆశ నిరాశను చేసుకుని తిరుగు ప్రయాణం కట్టాడు మూర్తి.

కోడలుచేసిన హంగామాకి అతనేం కించపడలేదు. ఆమె ప్రవర్తన నిజమేనేమో! అన్పించింది. ఆ పసి హృదయం మీద అలనాటి సంఘటనలు అంతలా గట్టి ముద్ర పడ్డాయా! అని విచారించాడు.

అంతే!

తర్వాత—

రైల్లో కూర్చుని తులసికి పెళ్ళి చెయ్యకపోతే వచ్చే నష్టం ఏమిటని ఆలోచించాడు. అతనికి ఆ విషయంలో తాత్కాలికంగా నష్టాలేమీ కన్పించలేదు. పోతే లాభాలు ఎక్కువగా కన్పించాయి.

తులసి ఇప్పుడు మూడొందల రూపాయలు పే చేస్తున్నాది. ఆ డబ్బుతోను, అతనికి వస్తూన్న పెన్షను డబ్బుతోనూ అతగాడి కుటుంబం సజావుగా సాగుతోంది. కట్టుకుందికి సరియైన గుడ్డ— తినడానికి తిండి— వుండడానికి ఇల్లు— కాపురం ఒకరు వేలెత్తి చూపించకుండా పోతుంది.

ఇటువంటప్పుడు—

తులసికి పెళ్ళిచేసి ఒక ఇంటిదాన్ని చేస్తేనో!?

నష్టాలు మిక్కుటంగా కన్పించాయి మూర్తికి.

అప్పుడు—

తులసి అతన్నికాదు, తులసి డబ్బు అతన్ని కాదు.

అ॥ అ॥ కొ॥

లండన్ నుంచి తిరిగి వస్తూన్న కేంద్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ రాజ్‌నారాయణ్‌కి న్యూయార్కు నుంచి బొంబాయి వస్తున్న విమానంలో కువైత్ విమానాశ్రయంలో ఆ విమానం ఎక్కిన తరువాత, అది బయలుదేరుటకు సిద్ధంగా వున్న సమయంలో "డ్యూటీ ఫ్రీ దుకాణం" నుంచి ఒక ట్రాన్సిస్టర్ రేడియో కొనుక్కోవాలన్న విషయం గుర్తుకు వచ్చింది. తన అసిస్టెంట్ ని విమానం దిగివెళ్ళి మూడు బ్యాండ్ల రేడియో ఒకటి కొనితెమ్మని పంపించారు. దీంతో 350 మంది ప్రయాణీకులు వున్న ఎయిర్ యిండియా జంబో 116 జట్ విమానం 25 నిమిషములు ఆలశ్యం అయ్యింది. విమాన చోదకుడు "ట్రాఫిక్" కారణాలవలన ఆలస్యమైనదని తన లాగ్ పుస్తకంలో పేర్కొన్నాడు. కువయట్‌లోని వైమానిక అధికారులు [వి. ఐ. పి — వెరీ యింపార్టెంట్ పర్‌చేజ్ ?] "అత్యంత అవసరమైన కొనుగోలు!" అని రిపోర్టులో రాసుకున్నారు —

తర్వాత—

అతని సుఖం — తృప్తి పటాపంచలై ఎగిరిపోతాయి. ఈ పండిపోతున్న వయసులో చాలీ చాలని తిండితో అతను కృశించి నశించి పోతాడు. అది అతను భరించలేడు.

అందుకనే...అందుకనే... !!!

ఒక పచ్చి అబద్ధం!

ఒక పిచ్చి ఆలోచన!

బాధ్యతగల తండ్రిగా ఓ దుష్ప్రవర్తన!

తులసికి పెళ్ళి చేయకూడదని నిశ్చయించుకున్నాడు. అందుకు తగ్గట్టుగా ఇంట్లో చెప్పాడు. పెళ్ళికొడుకు గుణగణాలు బాగున్నా బాగాలేవని చిత్రీకరించాడు. అతణ్ణి చెడ్డవానిగా చేసి కూతురు ముందు, భార్య ముందు నిలబెట్టాడు. ధ్యేయాన్ని నెరవేర్చుకుంటున్నా ననుకున్నాడు.

తులసి కూడ సంబంధం తప్పిపోయి

(36వ పేజీ చూడండి)

పసి బిడ్డకు జీర్ణసంబంధమైన
బాధలు కలిగినప్పుడు...

సౌమ్యంగా పనిచేసే
అమృతాంజన్
గ్రైప్ మిక్స్చర్
బాధను అతి త్వరగా తగ్గిస్తుంది
OBM 3410/4 TG

కడుపునొప్పి, అజీర్ణము, వాయువు, పళ్ళు వచ్చేటప్పుడు కలిగేబాధలు మొదలైన వాటిలో దేనితోనైనా సరే, మీ పసిబిడ్డ బాధ పడుతూంటే అమృతాంజన్ గ్రైప్ మిక్స్చర్‌తో అతి త్వరగా ఉపశమనం కల్గించండి త్వరగా సులభంగా తిరిగి మీ పసిబిడ్డ ఆనందంగా నవ్వుతుంది.

గృహౌషధములు తయారుచేయుటలో తరతరాలుగా నమ్మకకు పాత్రమైన అమృతాంజన్‌వారి తయారి.

అమృతాంజన్
లిమిటెడ్

ప కు లు

(18వ పేజీ తరువాయి)

సందుకు ఏమంతగా బాధపడలేదు పైగా సంబర పడ్డట్టు దాని ముఖం నిండా వెలుగు చూశాడు మూర్తి.

*　　*　　*

సాయంత్రం అయిదయ్యింది

ఆకాశం బాగా మబ్బుపట్టి వుంది. గాలి దురుసుగా వీస్తోంది.

పెరట్లోని ఎండిన రావి ఆకులు ఎగిరొచ్చి లోగిట్లో పడుతున్నాయి. మడత కుర్చీలో పడుకున్న మూర్తి మీద కూడ పడడంతో తెలివొచ్చినట్టైన — ఆలోచన్ల నుంచి తేరుకున్నాడతను.

వాటాలలోని వాళ్ళంతా వీధుల్లోని ధూళి గదులలోనికి చొరబడుతోందని తలుపులు బిగించు కుంటున్నారు.

వాతావరణం చూసి లేచి మూర్తి కుర్చీ మడత పెడుతున్నాడు.

వుంటూన్న గది నుంచే ఇల్లారికపు అల్లుడు పెద్దగా కేకపెట్టి అడుగుతున్నాడు.

'కారంపూడిలో వర్షాలెలా వున్నాయంటా.'

గాలికి ఆ ఎత్తు అరుగుల మేడ ఇంట్లోని వారంతా సందడి సందడిగా వున్నారు.

ఇంతలో—

తులసి—ఆమెతో ఒక అపరిచిత వ్యక్తి ఆ ఇంట్లోనికి జొరబడ్డారు. ఆ వ్యక్తి తులసికన్నా రెండడుగులు పొడవున్నట్టుగా వున్నాడు. పుష్టిగా— హుందాగా వున్నాడు. ఖరీదైన బట్టలు వేసుకున్నాడు. కావల్సినంతగా మూర్తిని చూసి నవ్వుతున్నాడు.

కూతురు తండ్రికి ఆవ్యక్తిని పరిచయం చేసి, సంగతి చెప్పింది.

అతనిపేరు హరి. వాళ్ల కంపెనీ మేనేజరట! కొన్నాళ్లు మిలటరీలో పనిచేశాట్ట! అతన్ని ఆమె— ఆమెను అతనూ ప్రేమించుకున్నార్ట! త్వరలో వాళ్లిద్దరూ వివాహం చేసుకోబోతున్నార్ట! ఆశీర్వదించమంటున్నారు.

మూర్తి కుర్చీని వారగా పెట్టి 'ఒసే' అంటూ భార్యని కేకేసి— విషయాన్ని విడమర్చి చెప్పాడు. 'సోద్యం' అని ముక్కు మీద వేలేసుకున్నా తర్వాత 'రఃదు జోడు' కుదిరిందని తృప్తిపడి హృదయపూర్వకంగా ఆశీర్వదించిందావిడ.

మూర్తి దీవించాడు.

ఆ సమయంలో— అతని మనసులో కూతురిపట్ల ద్వేషంగాని, విధి పట్ల కోపం గాని, అతనిపట్ల అతనికి ఏవగింపు గాని కలగలేదు. కాని,

'రెక్కలొస్తున్న పదులు గూళ్లని వెతుక్కుంటూ ఎగురుతున్నాయి' అని మాత్రం అనుకున్నాడు. అలా అనుకుంటున్నప్పుడు అతని కళ్లంట రెండు కన్నీటి చుక్కలు రాలి పడ్డాయి.

వాటిని ఏమని పిలవాలి!? ఆనంద బాష్పాలనా! విషాదాశ్రువులనా? ఏమని?! ఏమని?!

"శంకరశాస్త్రిగారి వీణా వాయిద్యం రేడియోలో స్టార్టింగ్ ట్రబులున్నమోటారు ఇంజనులాగ ఎలా వుందో వినండీ" అంటూ మూర్తికి దగ్గరగా ట్రాన్సిస్టర్ పట్టుకు వచ్చి నిలబడ్డాడు ఇల్లారికపు అల్లుడు అయిన ఇంటి ఓనరు.

"వెదరు బాగోలేక" అందామనుకుంటూన్న మూర్తి దగ్గుతో విలవిల్లాడి పోతున్నాడు.

తా జా కా లం

(7వ పేజీ తరువాయి)

కొంతమంది విద్యార్థుల్ని పోలీసులు పట్టుకుపోయారుకూడాను.

దేశంలో యూనివర్సిటీలు జిల్లాకొకటి చొప్పున వస్తున్నాయి! ఎక్కడో అక్కడ యూనివర్సిటీలో అల్లర్లులేకుండా దేశంలో సూర్యోదయం అవడంలేదు.

జలపాతం లాంటిది 'యువత' దీన్నుంచి విద్యుచ్ఛక్తి చేసి గ్రామాల్ని వెలిగిస్తారో? లేక యీ మహోధృతలో వెల్లువని ఇండ్ల మీదకి మళ్ళించి వాటిని ముంచేస్తారో? అది తేల్చుకోవలసింది యీ దేశం, యీ వ్యవస్థ—అంతే. దాంతో జలపాతానికేం సంబంధం లేదు ...

"పొలిటికల్ బేసెస్" యూనివర్సిటీలని — ముందుతరం దేశ సౌభాగ్యం కోసం ఎప్పుడు వదిలేస్తారా? అన్నదే సామాన్యుని ఆందోళన!

[వీరాజీ]